క్లుప్తంగా

సంఘ భవనానికి భూమిపూజ



వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో ఆదివారం యాదవసంఘం భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లాభిశెట్టి భానుచందర్, బద్దం సురేష్, గాదెపల్లి రమేశ్, నాగరాజు, రమేశ్, భార్గవ్, రఘు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో శ్రమదానం



ఆర్మూర్: పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం క్లాక్ టవర్ వద్ద శ్రమదానం చేశారు. ఈసందర్భంగా క్లాక్ టవర్ చుట్టూ పెరిగిన ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను, వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. గటడి ఆనంద్, కమిటీ అధ్యక్షుడు అశోక్, కమిటీ ఉపాధ్యక్షుడు కొక్కెర భూమన్న, సుంకే శ్రీనివాస్, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, కార్యదర్శి కొంతం రాజు, భూమయ్య, ఎస్సారెస్పి డీఈ గణేష్, బాస మోహన్, బొల్లు జీవన్, పురపాలక ఉద్యోగి వెన్న మోహన్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యానంతో జ్ఞానం పొందాలి



ఆర్మూర్: పిరమిడ్ ధ్యాన మందిరాలు గొప్ప శక్తి క్షేత్రాలని, సిద్దుల గుట్టపై ఉన్న పిరమిడ్ ధ్యాన క్షేత్రంలో ధ్యానం చేసి జ్ఞానం పొందాలని జ్ఞానదాత హరాచారి నారాయణ స్వామి అన్నారు. ధ్యాన క్షేత్రంలో ఆదివారం ఆయన ధ్యాన, ఆత్మ జ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాకాహారం భుజించాలని, ధ్యానం చేస్తూ ఆనందం పొందాలని సూచించారు. ధ్యాన కేంద్రం జిల్లా అధ్యక్షుడు సాయి కృష్ణారెడ్డి, నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగారాంరెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, సభ్యులు కూనింటి శేఖర్ రెడ్డి, అమరవాజి శ్రీనివాస్, పెంబర్తి నారాయణ, రాజారామ్, సంతోష్ కుమార్, నాగంపేట శ్రీనివాస్, అమృత రావు, దుబ్బాక గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

క్యాలెండర్ ఆవిష్కరణ



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో ఆదివారం మున్నూరుకాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘ అధ్యక్షుడు బీర్కూర్ శంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి డీసీసీ డెలిగెట్ గంగాశంకర్, కార్యదర్శి మాసుల శ్రీను, ఉపాధ్యక్షులు సాయిలు, గంగాధర్, ఎంఎల్ బాబు, యువజన అధ్యక్షులు యేషాలరవి, ఎర్రం సాయిలు, సంజీవ్, ఆకుల శ్రీనివాస్, కంజర వినాయక్ రాజు, నవీన్, అజయ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల అందజేత

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని గోసం బస్తీలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబం టేకి సాయవ్వ నివాసం ఉంటుంది. ఆమె కుమార్తె రాజేశ్వరీ వివాహానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారోజు సుధాకర్‌చారి ఆదివారం పుస్తేమట్టెలు అందజేశారు. అలాగే కిసాన్‌మోర్చ పట్టణ అధ్యక్షుడు యేషాల సూరి బియ్యాన్ని అందించారు. నాయకులు కొలిపాక బాలరాజు తదితరులున్నారు.

రుణమాఫీ అమలు చేయాలి



సిరికొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి డిమాండ్ చేశారు. మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో ఆదివారం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయరంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు తదిరతులు పాల్గొన్నారు.

బస్ డిపో ఏర్పాటయ్యేనా?

- 25 ఏళ్లుగా నెరవేరని నందిపేట్‌మండలవాసుల కల
- కొత్త ప్రభుత్వంపై ప్రజల ఆశలు



డిపో నిర్మాణం కోసం దీక్ష చేస్తున్న యువకులు (ఫైల్)



నందిపేటలో బస్ డిపో కోసం కేటాయించిన స్థలం

నందిపేట్(ఆర్మూర్): మండలకేంద్రంలో బస్‌డిపో ఏర్పాటు కోసం ఇరువై అయిదు ఏళ్ల నిరీక్షణకు మార్గం సుగమం కావడం లేదు. నందిపేటలో డిపో నిర్మాణానికి ఆర్టీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా అది కలగానే మారింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ సీపీఐ, సీపీఎంలు చేసిన రాస్తారోకోలు, ధర్నాలు, బంద్‌లకు తోడు బీజేపీ యువకులు చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు ఫలితం దక్కలేదు. గతంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు రహస్య పర్యటనలు చేసినా పనికి రాకుండా పోయాయి.

ఇదీ పరిస్థితి..

నందిపేట మండల కేంద్రంలో ఆర్టీసీ బస్‌డిపోను నిర్మిస్తామని ఇరువై అయిదు సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సరేలు నిర్వహించింది. అందుకుగాను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తెల్ల రేషన్‌కార్డుకు రూ.5 గులాబి రేషన్ కార్డుకు రూ. 10 చొప్పున వసూలు చేశారు. అవి సరిపోక పోవడంతో విరాళాలు సేకరించారు. పోగైన డబ్బుతో కొత్త బస్టాండు పక్కన నాలుగు ఎకరాల స్థలాన్ని రైతుల దగ్గర కొనుగోలు చేసి ఆర్టీసీ అధికారులకు అప్పగించారు. నెలలు గడిచినా ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు డిపో పనులు చేపడుతామని శంకుస్థాపన చేస్తామని చెప్పలేకపోయారు. దీంతో అప్పటి ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలు బంద్‌లు, రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఏకంగా అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. వరుసగా నాలుగు రోజుల పాటు ప్రజలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. అప్పటి ఎమ్మెల్యే మండవ వెంకటేశ్వరరావు స్పందించి త్వరలోనే బస్‌డిపో పనులు చేపడుతామని స్థానిక నాయకుల ద్వారా హామీ ఇచి దీక్షను విరమింపజేశారు. అయినా నెలలు గడిచినా పనులు ప్రారంభం కాలేవు. కొన్ని రోజుల తర్వాత మండవ మంత్రి అయ్యారు. మండల పర్యటనకు వచ్చిన ప్రతిసారీ ఆయనను నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో ఓటర్లను ఆకర్షించడానికి 13.12.1998న అప్పటి రాష్ట్ర రవాణశాఖ మంత్రిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌తో శంకుస్థాపన చేశారు. కానీ నిర్మాణ పనులు టెండర్లకే పరిమితమయ్యాయి. అదే సమయంలో నిజామాబాద్ డిపో–2 నిర్మాణం చేపట్టడంతో మండల ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తేవడంతో డిపో ప్రస్తానాన్ని రూ. 10 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి పరిమితం చేసి వదిలేశారు.

రూట్లు లేవనే సాకు...

నందిపేట మండల కేంద్రంలో బస్‌డిపో నిర్మించడానికి ఫిజిబిలిటీ లేదని, పైగా బోర్డులో నిధులు లేవని కొత్త డిపోలు నిర్మించే ప్రసక్తే లేదని ఆర్టీసీ అధికారులు చేతులెత్తేశారు. బస్‌డిపో నిర్మిస్తే రూట్లు సరిపోవని కొందరు అధికారులు సాకులు చూపారు. కానీ నందిపేటలో ప్రస్తుతం నిజామాబాద్-నిర్మల్ జిల్లాలను కలుపుతూ వంతెన ఏర్పడింది. దానిపై రోజుకు వేలాది వాహనాలు ప్రయాణిస్తున్నాయి. భైంసా, నిర్మల్, ఆర్మూర్, నిజామాబాద్ డిపోలకు చెందిన బస్‌లు నడుస్తున్నాయి. నందిపేటలో బస్‌డిపో ఉంటే ప్రయాణికులకు మరింత సౌకర్యంగా మారుతుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో నందిపేట బస్‌డిపో ఏర్పాటుపై ఆశలు పెరిగాయి. కానీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఇటీవల పర్యటన చేసి క్రీడా స్థలం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొత్త ప్రభుత్వంలోనైనా నందిపేట బస్‌డిపో ఏర్పాటుకు మొక్షం కలుగుతుందేమోనని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి



దూదిగాంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

- నిజామబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్
- పలు గ్రామాల్లో కొనసాగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

బాల్కొండ: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని నిజామబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మెండోరా మండలం దూదిగాం గ్రామంలో ఆదివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో పేదరికం దూరం చేయుటకు ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కేంద్రప్ర భుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. మరొకసారి ప్రజలు ప్రధానిగా మోదీని దీవించాలన్నారు. అనంతరం వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ సంతోష్, వైద్యాధికారి డాక్టర్‌రాకేశ్, నాయకులు నడ్పి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండలంలో..

నవీపేట: మండలంలోని తుంగిని, నిజాంపూర్ గ్రామాలలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర గ్రామసభలను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అధికారులు గ్రామస్తులకు వివరించారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో రామకృష్ణ, ఐకేపీ ఏపీఓ భూమేశ్వర్‌గౌడ్, తుంగిని సర్పంచ్ విజయ పాల్గొన్నారు.

రుద్రూర్ మండలంలో



కొత్తపల్లిలో మాట్లాడుతున్న అధికారి గోవర్ధన్

రుద్రూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోటగిరి ఉమ్మడి మండల ఆరోగ్యశాఖ విస్తరణ అధికారి గోవర్ధన్ కోరారు. వికాసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కోటగిరి మండలం సుద్దులం, కొత్తపల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అధికారులు వివరించారు. అధికారులు మారుతి, శివకుమార్, మణి, హుస్సేన్, కవిత, స్వప్న, హరి, సర్పంచులు సాయిలు, గడ్డం భారతి , ఉప సర్పంచ్ కమల, సిబ్బంది లలిత, పావని పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించారు. కార్యక్రమ క్యాలెండర్లను ఆవిష్కరించారు. సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, ఎంపీటీసీ రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ గంగాధర్, సూపరింటెండెంట్ లక్ష్మీ పాల్గొన్నారు.



గోవింద్‌పేట్ గ్రామంలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ



పడగల్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న హిందూ సంఘాల సభ్యులు



జలాల్పూర్‌లో..

వేల్పూర్/వర్ని: వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో ఆదివారం ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతలను హిందూ సంఘాల సభ్యులు పంపిణీ చేశారు. అలాగే వర్ని మండలంలోని జలాల్పూర్ గ్రామంలోనూ అయోధ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు.

రెంజల్: మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఆదివారం అయోధ్య అక్షింతలతో శోభాయాత్రను నిర్వహించారు. మహిళలు మంగళహారతులు, పెద్దలు భజనలు, యువతీ, యువకులు శ్రీరామ నామస్మరణ చేస్తు పురవీదుల్లో అక్షింతలతో ఊరేగింపు నిర్వహించారు.వీడీసీ ప్రతినిధులు నాగరాజు, ఒడ్డెక్క మోహన్, గంగాదాస్, నందు తదితరులు పాల్గొన్నారు.



కళ్యాపూర్‌లో అక్షింతల శోభాయాత్ర

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం



నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈసందర్భంగా ఆదివారం దరఖాస్తుల అన్‌లైన్‌ల ప్రక్రియనను ఆదివారం ప్రారంభించారు. నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. మండలంలో ప్రజాపాలన కార్యక్రమంలో 8684 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీవో మల్లేష్, తహసీల్దార్ అనిరుద్‌ల పర్యవేక్షణలో దరఖాస్తుల అన్‌లైన్‌ల ప్రక్రియ చేపట్టారన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో ఆదివారం యశోబుద్ధ క్యాలెండర్‌ను బహుజనవాది విజయ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బహుజనవాదులు గొట్టి రాజ్‌కుమార్, చిన్నారెడ్డి, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

ఫొటో గ్రాఫర్స్ యూనియన్..



రుద్రూర్: మండల ఫొటో గ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె సాయిలు, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ అశోక్, కోశాధికారిగా ఈ సాయిలు, సలహా దారులుగా హుస్సేన్, మోహన్, బాబురాం ఎన్నికయ్యారు. సభ్యులు అశోక్, శివప్ప, ప్రవీణ్, మోహన్ ఉన్నారు.

పద్మశాలి సంఘం..



బాల్కొండ: ముప్కాల్ పద్మశాలి సంఘం రెండవ పంత నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చన్నయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యదర్శిగా దాసరి నరేశ్, సంయుక్త కార్యదర్శిగా చిలుక నర్సయ్య, కోశాధికారిగా జోగు త్రిమూర్తి, కార్యవర్గ సభ్యులుగా హరిన్, ఆనంద్, పోశెట్టి, పెంటు గంగాధర్, సలహదారులుగా దాసరి నర్సింగ్ దాస్, లింగం, జోగు నర్సయ్య ఎన్నికయ్యారు.

యూత్ అసోసియేషన్..



భీమ్‌గల్: పట్టణంలోని బొదిరెగల్లి బొర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివాకం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తరుణ్, ఉపాధ్యక్షుడిగా నరేష్, కోశాకాధికారిగా తోట లక్ష్మణ్, సలహాదారుడిగా చరణ్ ఎన్నికయ్యారు. సభ్యులు నీలం రవి, బొదిరె నరేష్, గంగం నరేష్, లింబాద్రి, గంగ మోహన్, హరీష్, రాజు,రవి పాల్గొన్నారు.

ఘనంగా కండెరాయుడు మల్లన్న జాతర



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం కేంద్రంలో ఆదివారం వీడీసీ ఆధ్వర్యంలో కండె రాయుడు మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు ఆలయంలో మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వీడీసీ ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ రథంతో ప్రదక్షిణలు నిర్వహించారు. సర్పంచ్ కల్లెం మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, వీడీసీ సభ్యులు మోహన్ రెడ్డి, నాయకులు ముక్కెర విజయ్, ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తాణాకలాన్‌లో..

ఎడపల్లి(బోధన్): మండలంలోని తాణాకలాన్‌లో గొల్లకురుమలు మల్లన్న పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి భక్తులు నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఆధ్యాత్మికం..



వెల్మల్‌లో..



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వెల్మల్ గ్రామంలో మల్లన్న జాతర ఆదివారం ఘనంగా జరిగింది. భక్తులు ఆలయానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మల్లన్నకు పెరుగు నైవేద్యాలు సమర్పించారు.

ఖండోబా ఆలయ వార్షికోత్సవం



బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని కల్దుర్కి గ్రామంలో కండోభ ఆలయం వార్షికోత్సవం ఆదివారం కుర్మె సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుర్మె కులస్తులు, గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కండోభ స్వామి విగ్రహానికి మంగళహరతులతో ఊరేగింపు నిర్వహించారు. కీర్తనలు, భక్తిపాటలతో భజనలు నిర్వహించారు.

ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

వర్ని(మోస్రా): మండలంలోని గోవూరు గ్రామంలో ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈసందర్భంగా ఆలయం వద్ద హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

నేడు రుద్రూర్‌లో వైద్య శిబిరం

రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సోమవారం ఉచిత చిల్డ్రన్స్ హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నాం వరకు శిబిరం కొసాగుతుందని, స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆలయంలో అన్నప్రసాద వితరణ ఉంటుందని వెల్లడించారు.

సంక్రాంతికి ముగ్గుల పోటీలు

ఖలీల్‌వాడి: ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతికి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కార్యదర్శి సుజాత తెలిపారు. నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఐద్వా జిల్లాస్థాయి విస్తృ త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయంతం చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకు లు మంజుల, లావణ్య, కల్పన, అనీషా, రజి యా,శ్రీదేవి,యశోద తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – డెవిల్ (తెలుగు)-10.05, 7.00
రాఘవరెడ్డి (తెలుగు) – 4.15
సలార్ (హిందీ)- 10.10

స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 11.00, 2.35, 6.10, 9.45

స్క్రీన్-3 – హాయ్‌నాన్న- 12.20, 6.45, 10.00, డెవిల్ (తెలుగు) – 3.35

సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా

సుభాష్‌నగర్: పేదలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఆదివారం శ్రీ తెలంగాణ వాసవి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయనకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. వాసవి మాత బిడ్డగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని గుర్తుచేశారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన అర్బన్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మహిళలతో మాట్లాడుతున్న ముత్యాల సునీల్

భీమ్‌గల్: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ అన్నారు. మండలంలోని ముచ్కూర్‌లో ఆదివారం ఆయన పర్యటించి, గ్రామస్తులతో మాట్లాడారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నవారికి సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహిళల సమస్యలు తెలుసుకొని, పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, సంతోషరెడ్డి, లింబాద్రి, రామ్‌రెడ్డి, కృష్ణగౌడ్, దువ్వాల నరేందర్, రఘు, సచిన్, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీల్

బాల్కొండ: ముప్కాల్‌కు చెందిన జోగు నర్సయ్య, నడ్పమ్మ భూదేవి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ పరామర్శించారు. నాయకులు ముత్యంరెడ్డి, ప్రవీణ్, మల్లారెడ్డి, అబ్రర్, విజయ్, మయూర్ తదితరులు పాల్గొన్నారు.